# <u>పత్రికా ప్రచురణార్ధము</u>

మహబూబాబాద్ జిల్లాలో గల 101-డోర్నకల్ (షె.తె) అసెంబ్లీ నియోజకవర్గం మరియు 102-మహబూబాబాద్ (షె.తె) అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ప్రత్యేక ఓటర్ల సవరణ కార్యక్రమము తేది.10.09.2018 నుండి 25.09.2018 వరకు నిర్వహించ బడుచున్నది. తేది.10.09.2018 న ఓటర్ల జాబితా ముసాయిదా ప్రతిని అన్ని పోలింగు స్టేషన్ల పరిధిలో ప్రచురణ చేయటం జరిగినది.

ఆ కార్యక్రమములో భాగంగా తేది.15.09.2018 మరియు తేది.16.09.2018 న పైన పేర్కొనిన అసెంబ్లీ నియోజకవర్గం లలో గల అన్ని పోలింగు స్టేషన్ల పరిధిలో ప్రత్యేక ఓటర్ల నమోదు / సవరణ కార్యక్రమమును బూత్ లెవెల్ అధికారులు నిర్వహించు చున్నారు. బూత్ లెవెల్ అధికారులు అందరూ ఆ రెండు రోజులలో తమకు కేటాయించిన పోలింగు స్టేషన్ల వద్ద దరఖాస్తు ఫారములు ప్రజలందరికి అందుబాటులో ఉంచెదరు. తేది.01.01.2018 నాటికి 18 సం. వయస్సు నిండిన అర్హులయిన వయోజను లందరూ ఈ అవకాశమును వినియోగించుకొని ఓటరుగా నమోదు/సవరణ చేసుకొనవలసినదిగా కోరనైనది. మిగిలిన రోజులలో అనగా తేది.10.09.2018 నుండి 25.09.2018 వరకు వయోజనులు సంబంధిత మండల కార్యాలయము నందు గాని, బూత్ లెవెల్ అధికారుల కు గాని ఓటరు నమోదు/సవరణ దరఖాస్తులను అందచేయ వచ్చును. ఆన్-లైన్ ద్వారా కూడా తేది. 25.09.2018 వరకు ఓటరు నమోదు/సవరణ కొరకు దరఖాస్తు చేయవచ్చును.

కావున అర్హులయిన వయోజను లందరూ ఈ అవకాశమును వినియోగించుకొన వలసినదిగా కోరనైనది.

జిల్లా కలెక్టరు మరియు ఎన్నికల
అధికారి, మహబూబాబాద్.